
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:7(3), July 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# జనరంజని


డా. ఎ. సునీత,
అసోసియేట్ ప్రొఫెసర్
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్),
బేగంపేట.

కోడూరి కౌసల్యాదేవి రచించిన నవలలో జనరంజని నవల ప్రత్యేకమైనది. ఈ నవలలో ఇతివృత్తం కళాకారిణులు అయిన మహిళలు ఎదుర్కొనే సమస్యలకు సంబంధించినది. కళారంగంలో అత్యంత పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న మహిళల జీవితాలను శాసిస్తున్న కుటుంబాధికారాలు, స్వార్థపూరిత వ్యవస్థ వలన సంక్రమించిన నిందారోపణలు వంటి అంశాలు కళాకారిణులు అయిన మహిళల జీవితాలపై ఏ విధమైన ప్రభావాన్ని కల్గిస్తాయో పరిశీలించటమే ఈ వ్యాస ప్రధానోద్దేశ్యం.

నటిగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న అనూరాధకు వ్యక్తిగా తన ఇష్టాయిష్టాలను, మనోభీష్టాలను వెల్లడించే అవకాశం ఇవ్వకుండా ఆదేశాలు జారీ చేస్తుంది ఆమె తల్లి జయమ్మ, ఒకసారి స్నేహితుల ఇంటికి వెళ్ళి వచ్చిన అనూరాధతో "అలాంటి మామూలు ఇళ్ళకు మనం వెళ్ళడమేమిటి? మనమెక్కడ, వాళ్ళెక్కడ? ఎప్పుడో కలిసి చదువుకుంటే చదువుకున్నారు" (పు.35) అంటూ మందలిస్తుంది. ఈ అంతస్తూ, స్నేహితులను దూరం చేసే కీర్తి నాకు వద్దు. నన్ను మామూలుగా అందరిలాగా హాయిగా బ్రతకనీయి" అని గొంతెత్తి అరచి చెప్పాలని పించినా అనూరాధకు జయమ్మ సాన్నిధ్యంలో గొంతు లేవదు.

చిత్రరంగంలో అనూరాధ పేరు మారుమ్రోగుతున్నా వ్యక్తిగతంగా దర్శక నిర్మాతల దృష్టిలో విలువ లేనిదవుతుంది. "అమ్మగారితో మాట్లాడామండీ" (పు.42) అంటారు దర్శక నిర్మాతలు, "ఈ రోజు ఫలానా స్టూడియోకు వెళ్ళాలి. ఫలానా చిత్రంలో పనిచేయాలి" ఇంతవరకే ఆదేశిస్తుంది ఆమె తల్లి. కేవలం చిత్రానికి కావలసిన చిలుక పలుకులు పలికి అవసరమైన గెంతులు గెంతి రావడమే వృత్తిగా మారిన పనిపై అనూరాధకు విసుగు పుడుతుంది.

స్నేహితురాలితో ఒక కప్పు కాఫీ తాగే అదృష్టం కూడా లేదని చెపుతున్న సందర్భంలో ఆరోగ్యం శుభ్రంగా నల్లరాయిలా ఉన్నది. నేను అన్ని నియమాలు పాటించకపోతే ఈ నాజూకు పోయి గుండ్రాయిలా తయారౌతానట. అపుడు ఈ చిత్రాలలో నటనా, డబ్బూ ఉండదే మరి! అజీర్ణ రోగి లాగా పళ్ళ రసాలపై


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:7(3), July 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఎక్కువగా నా ప్రాణాలు నిలుపుకోవాలి" అంటూ నట జీవనంలోని కఠోర నియమాలను వెల్లడిస్తుంది. కడుపుకు నచ్చింది తినే యోగ్యత లేని వృత్తి ధర్మాన్ని సూచిస్తున్నాయి ఈ మాటలు.

ధనాశతో తల్లి తన జీవితాన్ని వక్రమార్గం పట్టిస్తుందని గ్రహిస్తుంది అనూరాధ. నాగేంద్రం అనే నిర్మాతను రెండో పెళ్లి చేసుకోమని చెప్పే సందర్భంలో జయమ్మ "నీ డబ్బు, అందం చూచి ఎవడైనా వెంటపడతాడు. తెలివైన దానివైతే ఆలోచించి మరీ అడుగు ముందుకు వేయాలి. ఆఫ్టరాల్, ఏముంది వివాహ జీవితంలో? అందం, ఆకర్షణ, కళ, స్వేచ్ఛ అన్నిటికీ సమాధి పెళ్ళి. అందుకే ఆ ఘట్టం ఎంత ఆలస్యంగా అయితే అంత మంచిది. నీ ధనంపై ఆశలేని నిన్ను సమాజం నుంచి రక్షించగల కోటీశ్వరుడిని ఎన్నుకోవాలి" అన్న మాటలు వివాహమే స్త్రీ జీవితానికి పరమావధిగా నిర్ణయించబడిన పితృస్వామ్య సమాజంలో జయమ్మ మాటలు వైరుధ్యంగా ఉండటాన్ని గమనించవచ్చు.

కళ, స్వేచ్ఛ, అందం, ఆకర్షణలకు అన్నిటికీ సమాధి పెళ్ళి అయినపుడు స్త్రీల జీవిత లక్ష్య నిర్దేశనలో ఈ పెళ్ళి అనే భావనకు ఎందుకు ప్రాముఖ్యం లభించింది. జయమ్మ మాటలను బట్టి పెళ్ళి స్త్రీ అన్ని స్వేచ్ఛలకు సమాధిగా చెప్పబడినపుడు ఒక్క అనూరాధ విషయంలోనే పెళ్ళి అనవసరమా అనే ప్రశ్న ఉదయిస్తుంది. అనూరాధ సినీనటి ఆర్థికంగా ఇతర స్త్రీలకు లేని ప్రాధాన్యత ఆమెకుంది. అటువంటి స్త్రీలకు వివాహం జరిగితే వారి సంపాదన పైన తమకు ఎలాంటి అధికారం ఉండదు. కాబట్టి కళాకారిణులైన స్త్రీలు తమ సంపాదన నిమిత్తం పితృస్వామ్య సంస్కృతి ఏర్పరచిన వివాహ వ్యవస్థకు దూరంగా ఉంటేనే వారిని ఆశ్రయించుకొని ఉన్నవారి ప్రయోజనాలు నెరవేరడానికి మార్గం సుగమం అవుతుంది. అందుకే స్త్రీకి పెళ్ళి, కుటుంబం, పిల్లలు పరమ లక్ష్యం అన్న వ్యవస్థలో పెరిగిన స్త్రీ అయినప్పటికీ స్వంత కూతురి విషయంలో ఆ పెళ్ళిని తిరస్కరించే వైరుధ్య భావాన్ని ప్రకటించింది జయమ్మ.

ఈ విధంగా జనరంజని నవలలో రచయిత్రి కళాకారిణులు అయిన స్త్రీలు, ధనం సంపాదించే యంత్రాలుగా కుటుంబంలో పరిగణింపబడతారని, వ్యక్తిగత స్వేచ్ఛ లేకుండా ఒంటరి బందీలుగా మారిపోయి, తమ కళ ద్వారా నలుగురికి వినోదాన్ని పంచి, విషాదకర స్థితిని తాము ఎదుర్కొంటారని వివరించింది. ధన వ్యామోహంలో పడ్డ వారు కన్న బిడ్డలపైన మమకారం లేకుండా ప్రవర్తిస్తారని జయమ్మ పాత్ర ద్వారా నిరూపించింది. అంతే కాకుండా కళాకారిణులు అయిన స్త్రీలను ముఖస్తుతికి పొగుడుతూనే, అంతర్లీనంగా వారిపై చులకన భావాలను కలిగి ఉండే సామాజిక మానవ స్వభావాలను ఈ నవల వెలికి తీసింది. కళారంగంలో పనిచేసిన స్త్రీలు కుటుంబ జీవనంలోకి ప్రవేశించినపుడు ఎదురయ్యే సమస్యలను చర్చించింది. మొత్తం మీద కళాకారిణులు అయిన స్త్రీలు సమాజం దృష్టిలో శీలం లేనివారుగా ముద్రింపబడతారనీ, పంజరంలోని చిలకల వలె జీవితాన్ని గడుపుతున్న వారిని సానుకూలంగా అర్థం చేసుకునే పరిస్థితులు సమాజంలో లేవని ఈ నవలలో కౌసల్యాదేవి స్పష్టం చేసింది. అందుకే ఒక కళాకారిణి జీవితాన్ని అర్థం చేసుకొని ఆమెకు ఆసరాగా నిలిచిన చంద్రమౌళి పాత్రను సృష్టించి, అలాంటి సహృదయులుంటే వారి జీవితాలు ఆనందంగా సాగుతాయనే ఆకాంక్షను ఈ నవలలో వ్యక్తపరచింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:7(3), July 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**ఆధార గ్రంథాలు**

1. వల్లంపాటి వెంకట సుబ్బయ్య – నవలా శిల్పం.
2. కోడూరి కౌసల్యాదేవి – జనరంజని నవలా.